క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు పితృవియోగం



రాయపర్తి : మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తండ్రి కేవ్లానాయక్ (105) శనివారం మృతి చెందాడు. మండలంలోని బాలాజీతండాలోని నివాసంలో కేవ్లానాయక్ మృతదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేవ్లానాయక్ కొడుకులైన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్‌నాయక్‌లను దయాకర్‌రావు పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



గీసుకొండ : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజు సారధ్యంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను శనివారం శాలువాలతో సన్మానించారు. తొలుత వారు మహేశ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జోలె చిన్ని, బండి రాజు, తదితరులున్నారు.

ఎంపీ కృష్ణయ్యకు..

వర్ధన్నపేట : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) ఆర్.కృష్ణయ్యను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం(టీఏఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఆధ్వర్యంలో నాయకులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మామిళ్ల చెన్నయ్య, డాక్టర్ జన్ను భిక్షపతి తదితరులున్నారు.

ఎస్సైలకు..

నర్సంపేట రూరల్ : స్థానిక పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సైలు సీహెచ్.రవికుమార్, గూడ అరుణ్ గౌడ్‌లను బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్, రాష్ట్ర నాయకుడు మచ్చిక రాజు గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. తొలుత పూలబొకే అందించి అభినందించారు. కార్యక్రమంలో దాసరిపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కాలే రాజు, తదితరులున్నారు.

తహసీల్దార్‌కు..

దుగ్గొండి : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డిని జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మేరుగు రాంబాబు, ముత్యాల రాజు శనివారం శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. అనంతరం రాంబాబు, రాజు మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణలో అధికారుల సహకారం కీలకమని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల దిలీప్, వేముల రాంచందర్, బొడిగె మోహన్, పేరబోయిన సురేశ్, మంద రమేశ్, మోర్తాల అఖిల్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

ఖానాపురం : మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండెం భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా అలువాల భిక్షపతి, అసోసియేట్ అధ్యక్షుడుగా రమేశ్, ఉపాధ్యక్షురాలిగా భూక్య విజయలక్ష్మి, కార్యదర్శులుగా రాజునాయక్, శామంత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడారు. జీఓ నంబర్ 317 ప్రకారం ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు ఉమామహేశ్వర్, నాయకులు రాజు, సుధాకర్, మహేందర్, జేతురాం నాయక్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ కార్యవర్గం..

రాయపర్తి : మండల కేంద్రంలో స్థానిక ఆటో యూనియన్ మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బిల్లా సుధీర్‌రెడ్డి, అధ్యక్షుడిగా మండలంలోని పెర్కవేడుకు చెందిన మహ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడిగా చందు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా జనగాం సురేశ్, కోశాధికారిగా షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బషీర్, సలహాదారులుగా మైనొద్దీన్, కార్యవర్గ సభ్యులుగా డెక్క రఘు, యూసుఫ్, గుగులోతు సామ్య. సురేందర్, నిమ్మల రవి, రాజు, రామంచ రమేశ్, పిట్టల రమేశ్, గుడ్ల రవి, బుర్ర అశోక్, రంగు కుమార్ తదితరులు ఎన్నికయ్యారు.

విద్యార్థుల ఉన్నతిలో తల్లిదండ్రులు కీలకం

ఖానాపురం : విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడంలో తల్లిదండ్రులు కీలకమని జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాశ్ స్పష్టం చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సుభాశ్ అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరవడంతోపాటు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు టీవీ, మొబైల్, తదితరాలకు దూరంగా ఉండాలని, చదువు పట్ల ఆసక్తి పెంచే వాతావరణం ఇంటి వద్ద ఉండాలని చెప్పారు. సమావేశాల్లో హెచ్‌ఎంలు నర్సింహులు, దొడ్డ విజయ, ఉపాధ్యాయులు సోమలక్ష్మి, రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేట గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో హెచ్‌ఎం సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఖానాపురం : మాట్లాడుతున్న సుభాష్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లలిత, ఐసీటీసీ ప్రతినిధి వీరన్న మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. పాఠశాల ప్రగతి నివేదికను హెచ్‌ఎం చదివి వినిపించారు. సమావేశంలో ఉపాధ్యాయులు నీలిమ, సుధాకర్, వినోద, రాజు, మహిపాల్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రమణారావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రమేశ్ మాట్లాడారు. విద్యార్థులు అభివృద్ధి సాధించే దిశగా



నల్లబెల్లి : నారక్కపేటలో..

తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అనిల్, ఉపాధ్యాయులు దేవయ్య, మదన్‌మోహన్, కుమారస్వామి, రాజేశ్వర్‌రావు, లలిత్‌కుమార్, కల్యాణి, ధనలక్ష్మి, నర్సింగరావు, ఉపాధ్యాయులు టిట్రిస్, రాజకుమారి, అనిత, రహీం, శ్రీనివాస్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో హెచ్‌ఎం ఎలగొండ రామస్వామి మాట్లాడారు. విద్యార్థులు సాధించిన విజయాలు, అభ్యసనలో ప్రదర్శించిన సామర్థ్యాలను వివరించారు. విద్యార్థులు గీసిన చిత్రాలను ప్రదర్శించారు.

విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అవసరం

నర్సంపేట రూరల్ : విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అవసరమని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డీఆర్‌డీఓ ఎంఎంఐసీ డిజైన్ సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, హెడ్ డాక్టర్ సందీప్ చతుర్వేది అన్నారు. లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సంగ్–2024 ఏఈఈఈఈ వరంగల్ జోన్ కాంగ్రెస్ శనివారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై 5జీ, కాంపౌండ్ సెమీ కండక్టర్ టెక్నాలజీస్ అంశంపై వివరించారు. మాథ్ వర్క్ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ధర్మతేజాబడే, శివకుమార్, మహేశ్ నీరటి, శ్రీనివాసరావు, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిహరన్, డీన్ నారాయణ, స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ మధు, స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైజర్ సురేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో చెక్‌డ్యామ్‌కు మరమ్మతు



పనులను పర్యవేక్షిస్తున్న సారంగపాణి

వర్ధన్నపేట : మండలంలోని ఆకేరు వ్యాగు చెక్‌డ్యాంకు స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు చొరవతో తాత్కాలిక మరమ్మతు పనులు శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా పనులను మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి పర్యవేక్షిస్తూ మాట్లాడారు. రెండేళ్ల క్రితం భారీ వరదలకు చెక్‌డ్యాం తెగిపోవడంతో పరివాహక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పట్టణంలో భూగర్భ జలాలు సైతం అడుగంటిపోయాయని తెలిపారు. రైతులు, పట్టణ ప్రజలు సమస్యను ఇటీవల ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టడంలో జాప్యం జరుగుతుందని అధికారులు తెలిపారని చెప్పారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే నాగరాజు తన సొంత డబ్బుతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారని తెలిపారు. తాత్కాలిక మరమ్మతులతో ఆకేరు వాగు వరదకు అడ్డుకట్ట వేసేందుకు పనులను ఎమ్మెల్యే చేయిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాను పనులను పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి ఆకేరు వాగులో నీరు నిల్వ ఉండేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



పర్వతగిరి: మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్



రాయపర్తి : పెర్కవేడులో మాట్లాడుతున్న ఎంపీఓ

పర్వతగిరి : గ్రామపంచాయతీ సిబ్బంది పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ చెప్పారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, వీఓ అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యురాలు, గ్రామస్తులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి క్లోరినేషన్, తడి, పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నివారణ, తదితరాలపై సమాజంలోని ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని సూచించారు. పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. అనంతరం పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.

కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, సీసీ కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని పెర్కవేడులో విద్యార్థులు, మహిళలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం భవనంలో నిర్వహించిన ఎంపీఓ కూచన ప్రకాశ్ మాట్లాడారు. గ్రామాలను స్వచ్ఛత వైపు నడిపించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ, పౌష్టికాహారం, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ నాయక్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

చెన్నారావుపేట : చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు సరిత, స్వరూప సూచించారు. మండలంలోని అక్కల్‌చెడ శివారు రాంసింగ్ తండా, హరియా తండాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం నిర్వహించిన పోషక మాసం వేడుకల్లో వారు మాట్లాడారు. తొలుత చిరుధాన్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేరాలు, ఏఎన్‌ఎం రాణి, ఆయాలు జ్యోతి, ఆగమ్మ, ఆశవర్కర్లు రేణుక, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

సంగెం : హైదరాబాద్ కోఠీలోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరును అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం, బీసీ సెల్ నాయకుడు మునుకుంట్ల కోటేశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో రజక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు మునుకుంట్ల మోహన్, అధ్యక్షుడు వెంకట్రాజం, ఉపాధ్యక్షుడు పాణి, ప్రధాన కార్యదర్శి యువరాజు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, శంకర్, సలహాదారులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకం అందజేత

వర్ధన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక జీపీఏ సాధించిన పులి సాయి గణేశ్‌కు విద్యార్థికి అభయ ట్రస్ట్ సభ్యులు తోటకూరి రాజమణి, అన్వర్ శనివారం రూ.5 వేల చొప్పున ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పాఠశాలలో 1987–88 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ట్రస్ట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో భరత్‌కుమార్, వెంకటేశ్వర్లు, సుమతి, సతీశ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 16వ డివిజన్‌కు చెందిన ధర్మారం నుంచి కోటగండి వరకు (వరంగల్–నర్సంపేట దారిలో) వాకింగ్ చేస్తుండగా దొరికిన సెల్‌ఫోన్‌ను కొక్కొండ శ్రీకాంత్‌కు దానిని పోగొట్టుకున్న గీసుకొండకు చెందిన కోట చేరాలుకు శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌కు చేరాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని విద్యానగర్‌తండాకు చెందిన నేతావత్ రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనకు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పంపించిన రూ.2 వేల నగదును ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. రాంబాబు దుస్థితిని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన బాధితుడిని ఫోన్‌లో పరామర్శించారు.

నివాళి

రాయపర్తి : మండలంలోని ఎర్రకుంటతండాకు చెందిన గుగులోతు అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన మృతదేహానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సమ్మయ్య నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లయ్య, నాయకులు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

దుగ్గొండి : రోడ్లపై మక్కలు, వరిధాన్యం, తదితర పంట ఉత్పత్తులను ఆరబోయొద్దని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు రైతులను కోరారు. రహదారులపై ఆరబోస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బాధ్యులకు జైలు శిక్ష, జరిమానా తప్పదని స్పష్టం చేశారు.

రైస్ మిల్లుపై కేసు నమోదు

వర్ధన్నపేట : మండలంలోని లక్ష్మి గణపతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుపై సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు శనివారం రాత్రి దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారి సంధ్యారాణి వివరాలు వెల్లడించారు. సీఎంఆర్‌కు బియ్యం ఇవ్వకపోవడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 2022–23 సంవత్సరానికి సంబంధించి 4362.291 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వకపోవడంతో రూ.15.36 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. మిల్లులో ధాన్యం లేకపోవడంతో నిర్వాహకుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

వర్ధన్నపేట : పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఆయన వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న శనివారం నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ, వెంకన్న మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మైస సురేశ్, రామచంద్రారెడ్డి, ఐత సుధాకర్, రవీందర్‌రెడ్డి, మల్లెపాక సమ్మయ్య, కీమా నాయక్, చీటూరి రాజు, ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి భవన్‌లో..

సంగెం : మండల కేంద్రలలోని పద్మశాలి భవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరహరి, సభ్యులు సత్యనారాయణ, ఇప్పకాయల రమేశ్‌బాబు, విజయప్రకాశ్, మనోహర్, లక్ష్మినర్సయ్య, కృష్ణమూర్తి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి రిమాండ్

పర్వతగిరి : గంజాయితో పట్టుబడిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజగోపాల్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సై ప్రవీణ్ సిబ్బందితో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన అక్కల నితిన్, అన్నారం గ్రామానికి చెందిన కార్తీక్ నుంచి రూ.20 వేల విలువైన 838 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద గంజాయి కొనుగోలు చేసిన ముంజాలకుంటకు చెందిన తరుణ్, మోత్యతండాకు చెందిన జగన్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నితిన్, కార్తీక్‌లను రిమాండ్‌కు తరలించామని, మిగతా ఇద్దరు పరారీలో ఉన్నట్లు చెప్పారు.

గంజాయి స్వాధీనం

గీసుకొండ : ధర్మారం వద్ద రహదారిపై ఎస్సై జానీపాషా శనివారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా వరంగల్ మండిబజార్‌కు చెందిన మహ్మద్ ఉబేద్ నుంచి రూ.6,250 విలువైన 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ బాబూలాల్ తెలిపారు.

30 లీటర్ల గుడుంబా..

ఖానాపురం : నర్సంపేట–మహబూబాబాద్ రోడ్డులో వాహన తనిఖీ చేస్తుండగా 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి చెప్పారు. నాజీతండాకు చెందిన నీలమ్మ, బోటిమీదితండాకు చెందిన శంకర్, వీరస్వామి, లక్ష్మణ్‌తండాకు చెందిన హట్యా రెండు ద్విచక్ర వాహనాలపై గుడుంబా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తయారీదారుల అరెస్ట్

సంగెం : మండలంలోని నల్లబెల్లి శివారు తోట్లతండాకు చెందిన మూడు భిక్షపతి, మూడు శివ గుడుంబా తయారు చేసి సరఫరా చేస్తుండగా అరెస్ట్ చేసినట్టు ఎస్సై నరేశ్ తెలిపారు. పోలీసులు 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

రాయపర్తి : మండలంలోని పెర్కవేడుకు చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు బండి కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయనను ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను రవీందర్‌రెడ్డి కోరారు.

అక్కల్‌చెడలో..

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడకు చెందిన గుగులోతు చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం సాయంగా అందజేశారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెంకు చెందిన బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండె కరుణాకర్‌ని అతడి తండ్రి బుచ్చయ్య ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. బుచ్చయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆధునిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

నర్సంపేట : విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ మల్లం నవీన్ సూచించారు. ఆ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో పోటీ పెరిగిందని చెప్పారు. విద్యార్థులు పోటీలో నెగ్గాలంటే నైపుణ్యాలు పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు టాస్క్ ప్రోగ్రాంలో నమోదు చేసుకొని పరిశ్రమల అవసరాలను అనుగుణంగా శిక్షణ పొందాలని సూచించారు. మెరుగైన ఉద్యోగాలు లభించాలంటే ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమని చెప్పారు. టాస్క్ కన్వీనర్ రహీమొద్దీన్ మాట్లాడుతూ నమోదుకు సంబంధించిన వివరాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బైరి సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ కందాల సత్యనారాయణ, పరీక్షల నియంత్రణాధికారి కమలాకర్, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య, అధ్యాపకులు రాంబాబు, భద్రు భూక్య, రాజీరు, రజిత, రుద్రాణి, సంధ్య, గాయత్రి, గణేశ్, పూర్ణచందర్, వీరన్న, నిజాం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్

సమాజంలో శాంతి అందరి బాధ్యత



నర్సంపేట : శాంతి దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నర్సంపేట : సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత అని అక్షర ద స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. పట్టణంలోని ఆ స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెల్లని దుస్తులు ధరించి అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడారు. ప్రజలందరూ శాంతియుత జీవనం సాగించాలని కోరారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, సీఏఓ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ టెక్నో స్కూల్‌లో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో



నర్సంపేట రూరల్ : బాలాజీ టెక్నో స్కూల్‌లో..

నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. విద్య, విజ్ఞానం ప్రపంచ శాంతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చార్టులపై ప్రపంచ శాంతి నినాదాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రియాజుద్దీన్, రాజేశ్, రామ్మూర్తి, క్రాంతికుమార్, యాకూబ్‌రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తేనే మెరుగైన ఫలితాలు

పర్వతగిరి : విద్యార్థులు ఒత్తిడిని జయిస్తేనే మెరుగైన ఫలితాలు సాధించగలరని ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ సత్య స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన మోటివేషన్ తరగతులకు ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు జీవితం పట్ల అవగాహన పెంచుకుని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన దిశగా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. తద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దని చెప్పారు. క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ప్రణాళికాయుతంగా చదవాలని తెలిపారు. లక్ష్య సాధన దిశగా నిరంతరం ఏకాగ్రతతో కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడంలో లక్ష్యం కీలకమని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం, హ్యూమన్ రైట్స్ జయరాజ్, మానవ హక్కుల న్యాయ సలహాదారు బుగ్గ కల్పన, ప్రచార అధికారి కరీం, ఆర్గనైజర్ మధు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో సత్సంబంధాలు కీలకం

● ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

నల్లబెల్లి : శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలతో పోలీసులకు సత్సంబంధాలు కీలకమని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి డీసీపీ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలతో పోలీసులు మమేకం కావాలన్నారు. ఆకతాయిల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు.



సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ రవీందర్

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్, తదితరులు

నర్సంపేట : పట్టణంలోని విజడమ్ హైస్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ స్కూల్ డైరెక్టర్ జావెద్, కరస్పాండెంట్ జహంగీర్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి వారు అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ జావెద్, కరస్పాండెంట్ జహంగీర్ మాట్లాడారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మహ్మద్ ఫహీం, 9వ తరగతి విద్యార్థి చందన వరంగల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటారని చెప్పారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఫహీం, చందన ఈనెల 21 నుంచి 23 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ అకడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపల్ ప్రకాశ్, కోచ్ ప్రశాంత్‌కుమార్, పీఈటీలు రియాజ్, రాజేశ్, పృథ్వీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో అవకతవకలపై విచారణ చేయాలి

చెన్నారావుపేట : స్థానిక సొసైటీలో అవకతవకలు జరిగాయని తెలుపుతూ విచారణ చేయాలని మాజీ వైస్‌చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా సహకార అధికారి (డీసీఓ) నీరజకు శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈనెల 20న 67వ మహాసభ నిర్వహించగా ఆడిట్‌లో అవకతవకలున్నాయని పలువురు సభ్యులు ఆడిట్‌లో అవకతవకలున్నాయని ఆమోదించకుండా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.